


జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దిన పత్రిక

సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి జిల్లాల నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను ఆసక్తి గలవారు సంప్రదించండి.
శెట్టి వెంకటేష్ గౌడ్ సీఈవో
సెల్ నెంబర్ : 9052045 435,9542522611.

| మంగళవారం 03 మార్చి 2026 | పేజీలు 04 | వెల రూ: 2/- | సంపుటి 01 ,సంచిక 274 | ప్రచురణ : తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : కాసే అమృత |
|---|---|---|---|---|---|



## శ్రీపాదరావు చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్

సందేశం టైమ్స్, సూర్యాపేట, మార్చి 3: దివంగత శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేసిన శ్రీపాదరావు ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో విశిష్ట పాత్ర పోషించిన మహనీయుడని పేర్కొన్నారు. సభాపతి పదవికి వన్నె తెచ్చిన నాయకుడిగా ఆయన నిష్పాక్షికత, క్రమశిక్షణ, ప్రజాస్వామ్య పట్ల అంకితభావంతో సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. గ్రామాభివృద్ధి, బలహీన వర్గాల సంక్షేమం, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన కృషి విశేషమని, ఆయన సరళత, సమగ్రత, నిబద్ధత భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీతారామారావు, ఆర్డీఓ వేణు మాధవరావు, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, జడ్పీ సీఈఓ శిరీష, డిఎంహెచ్వో వెంకటరమణ, డిఎమ్ఓ నాగేశ్వర శర్మ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి సూర్యాపేట ఈ ప్రకటనను జారీ చేశారు.



## ఘనంగా గిరిజన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ శిక్షణ ముగింపు

సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 3: హైదరాబాద్‌లోని గిరిజన సాంస్కృతిక పరిశోధన-శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా నిర్వహించిన గిరిజన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి హాజరై శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన ముప్పై మంది గిరిజన కళా-కార్మిక ఉపాధ్యాయులను అభినందించి, తమ తమ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు ఈ ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ కళను నేర్పించి వారి అభిరుచికి, ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సంచాలకులు డాక్టర్ వేమూరి సముజ్వల మాట్లాడుతూ ఈ అరుదైన శిక్షణ కార్యక్రమానికి సహకారం అందించిన గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణ పొందిన వారు తమ తమ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థల పరిధిలో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వందలాది మంది విద్యార్థినీ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులు తాము తయారు చేసిన బ్లాక్ ప్రింటెడ్ ఫ్యాబ్రిక్స్, చీరలు, షాలువాలు, దుస్తుల మెటీరియల్స్ ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. శిక్షణనిచ్చిన డాక్టర్ సునీత ప్రసాద్ మాట్లాడుతూ ఈ కళకు అంతర్జాతీయ స్థాయి మార్కెట్ ఉందని, గిరిజనులు తయారు చేసిన వస్త్రాలకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు పోచం, సంధ్యారాణి, సూపరింటెండింగ్ ఇంజనీర్ హేమలత, గిరిజన మ్యూజియం క్యూరేటర్ డాక్టర్ ద్యావనపల్లి సత్యనారాయణ, పీఈటీసీ సమన్వయకర్త శైలజ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పౌరుల కోసం ఢిల్లీలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు

సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 3: మధ్యప్రాచ్య (పశ్చిమ ఆసియా) ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న తెలంగాణ పౌరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి ఏ , రేవంత్ఆ దేశాల మేరకు న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో 24 గంటల పాటు పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ ప్రతినిధి శెట్టి వెంకటేష్ తెలిపారు. విదేశాల్లో ఉన్న రాష్ట్ర పౌరులు మరియు వారి కుటుంబ సభ్యుల విన్నపాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ తో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. ప్రయాణ అంతరాయాలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైతే బాధితులు లేదా వారి బంధువులు సంప్రదించేందుకు వీలుగా శ్రీమతి వందన బరువా – 9871999044, శ్రీ సీహెచ్ చక్రవర్తి – 9958322143, శ్రీ జావేద్ హుస్సేన్ – 9910014749, మరియు శ్రీ రక్షిత్ నాయక్ – 9643723157 ల ఫోన్ నంబర్లను అధికారులు అందుబాటులో ఉంచారు. తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు ఈ కంట్రోల్ రూమ్ ద్వారా అవసరమైన సమన్వయం మరియు సహాయ సహకారాలను అందిస్తారని, కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్షోభ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తోందని న్యూ ఢిల్లీలోని తెలంగాణ సమాచార కేంద్రం పౌర సంబంధాల అధికారి ఒక ప్రకటనలో వెల్లడించారు.

## కుమ్మెర జాతర ఘటనపై జిల్లా కలెక్టర్ నివేదిక స్వీకరించిన బీసీ కమిషన్

సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 3: నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన ఘటనపై నివేదిక ఇవ్వాలని కోరిన నేపథ్యంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు జిల్లా కలెక్టర్ బధ్వావత్ సంతోష్ పంపిన నివేదిక అందినట్లు కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ తెలిపారు. కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి ఈ నెల 24వ తేదీన కుమ్మెర గ్రామాన్ని సందర్శించి ఘటనపై వివరాలు సేకరించగా, జిల్లా కలెక్టర్ ఎల్‌సి/256/2026 తేది 28-02-2026 ద్వారా సమగ్ర నివేదిక పంపినట్లు వెల్లడించారు. నివేదికలో ఫిబ్రవరి 25న పాప తండ్రి గణేష్‌కు జిల్లా పరిపాలన నిధి నుండి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించడంతో పాటు నాగర్‌కర్నూల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించినట్లు, రెండు పడకల గది కేటాయించే చర్యలు చేపట్టినట్లు, కుటుంబానికి అవసరమైన అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 17 నుండి 20 వరకు జరిగిన జాతరలో సుమారు ఇరవై వేల మంది భక్తులు పాల్గొన్నారని, ఫిబ్రవరి 18న పరస్పరం ఫిర్యాదులు నమోదు కాగా, ఫిబ్రవరి 21న రెండు నెలల పాప స్పందించకపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు మృతి చెందినట్లు ప్రకటించారని, తల్లి అనుమానం మేరకు కేసు అనుమానాస్పద మరణంగా నమోదు చేసినట్లు నివేదికలో తెలిపారు. ఈ కేసులో శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లను పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థాన కస్టడీకి పంపగా, మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. పాప తల్లి మౌనిక కుల ధృవీకరణపై తహశీల్దార్ నివేదిక ప్రకారం ఆమె కుటుంబం బీసీ-ఏ వర్గానికి చెందిన పిచ్చుగుంట్ల వంశానికి చెందినదని పేర్కొన్నారు. పాప జననం, చికిత్స వివరాలు, నాగర్‌కర్నూల్ ఆసుపత్రి మరియు హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రి నివేదికలు, తహశీల్దార్ నివేదిక, పంచనామాలు జిల్లా కలెక్టర్ నివేదికకు జతచేసినట్లు కమిషన్ వెల్లడించింది.



## తెలంగాణ క్రీడాకారులకు అండగా ప్రభుత్వం మంత్రి వాకిటి శ్రీహరి కీలక సమీక్ష

హైదరాబాద్, సందేశం టైమ్స్ ప్రతినిధి శెట్టి వెంకటేష్ : తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలిపేందుకు మరియు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో 2026–2027 బడ్జెట్ ప్రతిపాదనలపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త క్రీడా విధానం ద్వారా రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఒలింపిక్, పారా ఒలింపిక్, అంతర్జాతీయ మరియు జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు తక్షణమే ఆర్థిక సహాయం అందేలా పకడ్బందీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడంతో పాటు, క్రీడాకారులకు ఇచ్చే పారితోషికాలపై స్పష్టమైన విధివిధానాలను రూపొందించి నిష్పక్షపాతంగా అమలు చేయాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ప్రతిభ కనబరిచే ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అండగా ఉంటుందని, క్రీడా శాఖకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించే అంశంపై చర్చించినట్లు తెలిపారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొని క్రీడాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రికి వివరించారు.

## ప్రజావాణి పిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట సందేశం టైమ్స్, సూర్యాపేట, మార్చి 3: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన పిర్యాదులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన కలెక్టర్, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. వివిధ శాఖలలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై శాఖల వారీగా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించడంతో పాటు రాష్ట్ర స్థాయి ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించిన 25 దరఖాస్తులు, జిల్లా పంచాయతీ శాఖకు 7, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖకు 7, వైద్య ఆరోగ్య శాఖకు 6, మిగిలిన 38 దరఖాస్తులు వివిధ శాఖలకు చెందినవిగా మొత్తం 83 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, ప్రధాన కార్యనిర్వాహణ అధికారి శిరీష, రెవెన్యూ డివిజనల్ అధికారి వేణుమాధవరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సంక్షేమ శాఖ అధికారులు నర్సింహారావు, దయానందరాణి, నరసింహ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట సందేశం టైమ్స్, సూర్యాపేట, మార్చి 3: హుజూర్నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం హుజూర్నగర్‌లోని రామస్వామి గుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి అవసరమైతే అదనపు కార్మికులను నియమించి పనులను పూర్తిచేసి మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇండ్లు అందించేందుకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. బ్లాక్‌ల మధ్య అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సదుపాయం, మొక్కలు నాటడం, పెయింటింగ్ పనులు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలన్నీ పూర్తిచేసి ఎలాంటి లోపాలు లేకుండా పనులను ముగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు సంచాలకులు సిద్ధార్థ, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ కరుణాకర్ రెడ్డి, ఉద్యాన శాఖ ప్రాజెక్టు సంచాలకులు నాగయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ కవిత మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# విలువల రాజకీయానికి ప్రతీక దుద్దిళ్ల శ్రీపాదరావు కర్ణాటక సభాపతి యూటీ ఖాదర్ ఫరీద్

సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 3: స్పీకర్ వ్యవస్థకు వన్నె తెచ్చిన విలువల శిఖరం దుద్దిళ్ల శ్రీపాదరావు అని కర్ణాటక రాష్ట్ర సభాపతి యూటీ ఖాదర్ ఫరీద్ అన్నారు. సోమవారం హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్పకళా వేదికలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సభాపతి దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాజకీయాల్లో పదవి అనేది అధికారం కాదు బాధ్యత అని చాటి చెప్పిన దార్శనికుడు శ్రీపాదరావు అని పేర్కొన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి సభాపతి స్థాయికి ఎదిగిన ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనం లేకపోతే అది సేవ కాదని ఆయన బలంగా నమ్మారని, అధికార పక్షం ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందరికీ సమాన అవకాశం కల్పిస్తూ సభా పరిపాట్లను కాపాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. ప్రజాప్రతినిధి సరిగా పనిచేయకపోతే ప్రజలు వెనక్కి పిలిచే రీకాల్ విధానాన్ని సమర్థించిన ప్రజాస్వామ్యవాది శ్రీపాదరావు అని తెలిపారు. జీవితాంతం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసిన ఆయన మరణానంతరం కూడా ప్రజల గుండెల్లో నిలిచిపోయే మహనీయుడని అన్నారు. ఆయన చూపిన నైతిక విలువలు, పార్లమెంటరీ ప్రమాణాలు నేటి రాజకీయ నాయకులు అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా సేవే తన తండ్రి జీవిత ధ్యేయమని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు బండా ప్రకాశ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



# బెల్ట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన గురుకుల బాలికలు ప్రశంసాపత్రాలు అందజేత

సందేశం టైమ్స్, నడిగూడెం, మార్చి 3: మిర్యాలగూడలోని మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన కరాటే బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. సుమన్ షూటోకన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సినీ నటుడు సుమన్ విద్యార్థులకు తన చేతుల మీదుగా బెల్ట్ సర్టిఫికెట్లు, ప్రశంసాపత్రాలు అందజేయగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. నడిగూడెం గురుకుల పాఠశాల నుండి 43 మంది విద్యార్థినులు బెల్ట్ టెస్ట్‌లో పాల్గొని క్రమశిక్షణతో సాధన చేసి ఉత్తమ ప్రదర్శన కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. కరాటే ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. కరాటే మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్ మాట్లాడుతూ కరాటే కేవలం క్రీడ మాత్రమే కాకుండా ధైర్యం, నియంత్రణ, క్రమశిక్షణకు పునాది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలను సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు అభినందించారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 3: గ్రామాల సర్వతోముఖ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతాయుతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నాలుగు మండలాలకు చెందిన నాలుగో బ్యాచ్‌కు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని, చట్టపరమైన నిబంధనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో సమస్యలను గుర్తించడం, నిధులను సక్రమంగా వినియోగించడం, ప్రాధాన్యత ఆధారంగా పనులు పూర్తి చేయడం సర్పంచుల బాధ్యత అని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పనులను మార్చి 31లోగా పూర్తి చేయాలని, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వేసవి కాలంలో నీటి సరఫరా సక్రమంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలతో మమేకమై పారదర్శకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ మెటీరియల్‌తో కూడిన బ్యాగులను సర్పంచులకు అందజేశారు. కార్యక్రమంలో డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు, డి.డబ్ల్యూ.ఓ లలిత కుమారి మరియు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



# సామ్రాట్ గుప్తాను పరామర్శించిన బీజేపీ నాయకుడు కొణతం లక్ష్మీనారాయణ

సందేశం టైమ్స్, ఖమ్మం, మార్చి 3: ఖమ్మం జిల్లా బీజేపీ కోశాధికారి కొణతం లక్ష్మీనారాయణ టిబిజేపి జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తాను ఆయన స్వగృహంలో పరామర్శించి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రమాదం వివరాలు తెలుసుకున్న కొణతం లక్ష్మీనారాయణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ప్రజాసేవలో ఎప్పుడూ చురుకుగా ఉండే జర్నలిస్ట్ నాయకుడిగా మరింత ఉత్సాహంతో తిరిగి కార్యకలాపాల్లో పాల్గొనాలని సూచించారు. ప్రమాదంలో సామ్రాట్ గుప్తా కుమారుడు కూడా గాయపడిన విషయం తెలిసి విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులతో మాట్లాడి భరోసా కల్పించారు. పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొంటూ వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుని పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# శిశు సంరక్షణకు ప్రాధాన్యం వయోవృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి





సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 3: జిల్లాలో చిన్నారుల సంరక్షణ, దత్తత ప్రక్రియ వేగవంతం చేయడం మరియు వయోవృద్ధుల సంక్షేమ సేవలను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం మహిళా ప్రాంగణంలోని శిశు గృహ కేంద్రం మరియు ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకొని చిన్నారులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దత్తత ప్రక్రియ వేగవంతంగా కొనసాగించాలని సూచించారు. అనంతరం వయోవృద్ధుల కోసం నిర్వహిస్తున్న డే కేర్ ప్రణామ్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వృద్ధులతో మాట్లాడి సదుపాయాలపై ఆరా తీశారు. క్యారం, చెస్, పత్రికలు, టీవీ వంటి సదుపాయాలతో సంతోషంగా సమయం గడుపుతున్నామని వృద్ధులు తెలిపారు. ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారు ఈ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డే కేర్ సెంటర్‌లో మెంబర్షిప్ రిజిస్టర్, విజిటర్స్ రిజిస్టర్‌లను పరిశీలించి వృద్ధులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, ఫిజియోథెరపీ సామగ్రి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, డిసిపి రత్నం, మేనేజర్ మొగులయ్య, సఖి సీఏ కల్పన, సిబ్బంది దీప, జయశ్రీ, రెడ్ క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శిశు సంరక్షణ-వయోవృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి
## మహిళా ప్రాంగణంలోని శిశు గృహం, ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్ పి. ప్రావీణ్య




సంగారెడ్డి, మార్చి ०३( సందేశం టైమ్స్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్ )సంగారెడ్డి జిల్లాలో చిన్నారుల సంరక్షణ, దత్తత ప్రక్రియ వేగవంతం చేయడం మరియు వయోవృద్ధుల సంక్షేమ సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మహిళా ప్రాంగణంలోని శిశు గృహ కేంద్రం మరియు ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సోమవారం సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, పోషకాహారం, వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు.శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న ఏడుగురు చిన్నారుల సంరక్షణ, ఫీడింగ్, వైద్య పరీక్షలు, దత్తత ప్రక్రియ పురోగతి వంటి అంశాలపై జిల్లా సంక్షేమ అధికారులతో సమీక్షించారు. దత్తత ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని అధికారులు తెలియజేశారు. చిన్నారులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించి వయోవృద్ధులతో మాట్లాడి కేంద్రంలో అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. క్యారం, చెస్, పత్రికలు, టీవీ వంటి సదుపాయాలతో సంతోషంగా సమయం గడుపుతున్నామని వృద్ధులు తెలిపారు. ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారు ఈ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.డే కేర్ సెంటర్‌లో మెంబర్షిప్, విజిటర్స్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, వయోవృద్ధులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయడం, ఫిజియోథెరపీ సామగ్రి అందుబాటులో ఉంచడం వంటి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, డిసిపి రత్నం, మేనేజర్ మొగులయ్య, సఖి సీఏ కల్పన, డే కేర్ సిబ్బంది దీప, జయశ్రీ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# యువతకు గోల్డెన్ ఛాన్స్ సందేశం టైమ్స్‌లో విలేకరి, అకాడమీలో కోచ్ అవకాశం

సందేశం టైమ్స్, హైదరాబాద్, మార్చి 3: సమాజంలో అన్యాయాన్ని ఎదుర్కొంటూ శారీరక-మానసిక దృఢత్వంతో కూడిన యువతను తయారు చేయాలనే లక్ష్యంతో సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక మరియు ఫేమస్ టేక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అకాడమీ వ్యవస్థాపకులు శెట్టి వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆసక్తి గల యువకులు సందేశం టైమ్స్ పత్రికలో విలేకరులుగా, ఫేమస్ టేక్వాండో అకాడమీలో ప్రొఫెషనల్ కోచ్‌లుగా పనిచేసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 20 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల స్త్రీ, పురుషులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని, ఎంపికైన వారికి మూడు నెలలపాటు ఉచితంగా టేక్వాండో శిక్షణ ఇవ్వబడుతుందని చెప్పారు. శిక్షణ పూర్తైన తర్వాత ఎటువంటి పెట్టుబడి లేకుండానే తమ ప్రాంతాల్లో సెంటర్లు ప్రారంభించి గౌరవప్రదమైన కోచ్‌లుగా స్థిరపడే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు వస్తేనే మంచి సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొంటూ, సందేశం టైమ్స్ ద్వారా జర్నలిజం రంగంలో సేవ చేసే అవకాశం, అకాడమీ ద్వారా క్రీడా రంగంలో ఉపాధి కల్పిస్తూ సమాజ మార్పుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు 9052045435 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.



# మర్వేల్లిలో ఘనంగా స్వయంపాలన దినోత్సవం

సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 03: సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని మర్వేల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు స్వీకరించి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయులుగా భార్గవి, డీఈవోగా ఆర్మాన్, ఎంఈఓగా జ్యోతిక, కలెక్టర్‌గా అక్షిత, విద్యాశాఖ మంత్రిగా కౌశిక్ బాధ్యతలు నిర్వహించగా, ఉపాధ్యాయులుగా మనీషా, రేణుక, వర్ష, సంకీర్తన, శ్రీరామ్, విశ్వతేజ, లక్షిత్, నితిన్, మనోహర్, మల్లేష్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన పాఠశాల యాజమాన్యం విశిష్టంగా ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులు అందజేసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ స్వయంపాలన దినోత్సవం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందుతాయని, భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో రాణించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రితిన్ రెడ్డి, సంగయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉసిరికాపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనానికి భూమిపూజ





సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 03 (టి సంగమేశ్వర్): సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని ఉసిరికాపల్లి గ్రామంలో మహిళల సాధికారతకు మరో ముందడుగుగా మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులతో నిర్మించనున్న భవనానికి సోమవారం గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ కవెల్లి రాజు, ఏఈ కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ సాలె నర్సింలు, పంచాయతీ కార్యదర్శి శేఖర్, వార్డు సభ్యులు మోహన్, శ్రీకాంత్, మల్లయ్య తదితరులు కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సమాఖ్య సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భవనం నిర్మాణంతో గ్రామ మహిళలకు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక వేదిక లభిస్తుందని, గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 03: (టి సంగమేశ్వర్) సంగారెడ్డి జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, వ్యవసాయం, విద్య, వైద్య ఆరోగ్యం, మహిళా మరియు శిశు సంక్షేమ, పౌర సరఫరాలు, పశుసంవర్ధక శాఖలకు సంబంధించిన పలు ఫిర్యాదులు అర్జీదారులు సమర్పించగా, మొత్తం 56 అర్జీలు అందినట్లు వెల్లడించారు. అందిన ప్రతి అర్జీని గంభీరంగా పరిగణించి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకుని సమయపాలనతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేస్తున్నందున అధికారులు బాధ్యతతో స్పందించాలని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, నారాయణఖేడ్ ఉప కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# సాయి పేటలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభం

సందేశం టైమ్స్, సంగారెడ్డి, మార్చి 03 (టి సంగమేశ్వర్): వట్పల్లి మండల పరిధిలోని సాయి పేట గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఆలూరి సంతోష ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామల మీనా చంద్రశేఖర్, వార్డ్ సభ్యులు పాల్గొని పథకాన్ని ప్రారంభించారు. గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పడమటి మల్లేశం సమన్వయంతో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నడిపి శ్రీశైలం, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో ఉపాధి అవకాశాలు పెరిగి అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని నాయకులు తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామ ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఆలూరి సంతోష ఆంజనేయులు సూచించారు.

# మహిళా సమాఖ్య భవనం నిర్మాణానికి భూమిపూజ మహిళల సాధికారతకు మరో ముందడుగు



సందేశం టైమ్స్, నారాయణఖేడ్, మార్చి 03 (టి చంద్రశేఖర్):నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల పరిధిలోని దుదగోండ గ్రామ పంచాయతీ గట్ లింగంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళా సంఘాల సాధికారత, స్వయం ఉపాధి అభివృద్ధి మరియు సామాజిక-ఆర్థిక పురోగతిని దృష్టిలో ఉంచుకుని రూ.10 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ మహిళల అభివృద్ధికి ఇది కీలకమైన అడుగు అని, భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజిరెడ్డి, బ్రహ్మానంద్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శేరి రాజు, శ్రీకాంత్ రెడ్డి, దుదగోండ సర్పంచ్ చోద్ర లీలా, ఉపసర్పంచ్ ప్రతిభ అనిల్ పాటిల్, గ్రామ పెద్దలు దౌలత్ రావు పాటిల్, ధనరాజ్ పాటిల్, వార్డు సభ్యులు, మండల సమాఖ్య ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళా సమాఖ్య భవనం నిర్మాణంతో గ్రామ మహిళలకు శిక్షణ, సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు వేదిక లభించి సాధికారత మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు.

# నిమ్జ్‌లో మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ఆదేశం



సంగారెడ్డి, మార్చి 3( సందేశం టైం సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర ) జహీరాబాద్ ప్రాంతంలోని నిమ్జ్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో నిమ్జ్ తొలి దశలో స్వాధీనం చేసుకున్న భూముల సరిహద్దుల గుర్తింపు, పెంచింగ్ పనులు, సమీప రహదారుల అభివృద్ధి, నిమ్జ్‌కు అనుసంధానించే ప్రధాన మార్గాల విస్తరణ తదితర అంశాలపై నిమ్జ్, టీజీఐఐసీ, సర్వే మరియు రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిమ్జ్‌లో మౌలిక వసతుల కల్పనకు బాధ్యత వహిస్తున్న ఎస్ఆర్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటివరకు సేకరించిన భూములను వెంటనే అప్పగించాలని సూచించారు. లే అవుట్ అభివృద్ధి కోసం పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. లే అవుట్ ప్రకారం రహదారులు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు కోసం సేకరించిన భూముల్లో హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.గతంలోనే భూములు స్వాధీనం చేసుకుని రైతులకు నష్టపరిహారం చెల్లించామని, అయితే పనులు ప్రారంభం కాకపోవడంతో తాత్కాలికంగా పంటలు సాగు చేసుకునేందుకు అనుమతించామని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇకపై కొత్తగా పంటలు వేయకుండా చూడాలని సూచించారు. ఇప్పటికే పంటలు వేసి ఉంటే కోతల వరకు వేచి ఉండాలని తెలిపారు.సర్వే ప్రక్రియను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సర్వే సమయంలో ఏర్పాటు చేసే హద్దురాళ్లను ఎవరూ తొలగించరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, సంగారెడ్డి నియోజకవర్గంలోని మున్సిపల్ పట్టణాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు అవసరమైన పాలనాపరమైన అనుమతులను వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. పట్టణ పాఠశాలల వసతిగృహాల్లో సానిటేషన్, టాయిలెట్ సమస్యలను ప్రస్తావిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.



# చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ నల్లపోచమ్మ ఆలయం తాత్కాలికంగా మూసివేత

మానూర్, మార్చి 3( సందేశం టైం సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం పరిధి బోరంచ గ్రామ శివారులో, మంజీర నది ఒడ్డున ఉన్న ప్రసిద్ధ శ్రీ నల్లపోచమ్మ ఆలయంను చంద్రగ్రహణం సందర్భంగా తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఆలయ నిర్వాహక అధికారి శివరుద్రప్ప ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం ఏర్పడనున్న చంద్రగ్రహణాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాల్లో మార్పులు చేసినట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం ఉదయం 5 గంటలకు అమ్మవారికి అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉదయం 6 గంటలకు ఆలయ ద్వారాలను మూసివేస్తారని పేర్కొన్నారు.ఆ సమయం నుంచి గ్రహణం ముగిసే వరకు అమ్మవారికి సంబంధించిన అన్ని పూజా, సేవా కార్యక్రమాలను నిలిపివేస్తామని చెప్పారు. గ్రహణం అనంతరం మరుసటి రోజు బుధవారం ఉదయం ఆలయ శుద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. సంప్రోక్షణ అనంతరం అమ్మవారికి అభిషేకం నిర్వహించి, ఉదయం 8 గంటలకు భక్తులకు పునర్దర్శనం కల్పిస్తామని వెల్లడించారు. ఆ తర్వాత నిత్య పూజా కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.గ్రహణం సందర్భంగా ఆలయ ఆచార సంప్రదాయాలను పాటించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంటూ, మార్పులను భక్తులు గమనించి ఆలయ అధికారులకు సహకరించాలని శివరుద్రప్ప విజ్ఞప్తి చేశారు.



# మరవెల్లిలో టేక్మాల్ బస్వరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

సందేశం టైమ్స్, వట్పల్లి, మార్చి 03 (టి సంగమేశ్వర్): సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల పరిధిలోని మరవెల్లి గ్రామంలో టేక్మాల్ బస్వరాజు 43వ జన్మదిన వేడుకలను స్నేహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్వరాజు కేక్ కట్ చేసి స్నేహితులతో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం స్నేహితులు శాలువా కప్పి సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ బస్వరాజు అమాయక స్వభావం కలిగిన వ్యక్తి, ఎప్పుడూ చిరునవ్వుతో అందరినీ పలకరిస్తూ ఉండే మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో తమ్మన్నగారి నాగరాజు, తీగ్గుల రాజశేఖర్, మఠం మల్లిఖార్జున్ స్వామి, టీ మహేష్, అభి, సంతోష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయగా వేడుకలు స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగాయి.




# 2026 టీ20 వరల్డ్ కప్: సూపర్-8 దశకు అర్హత సాధించిన జట్లు మరియు వాటి వివరాలు

సూపర్-8లో టాప్-8 జట్ల పోటీకి స్వాగతం! 2026 ICC Men's T20 World Cup టీ20 వరల్డ్ కప్‌లో ప్రాథమిక గ్రూప్ సందర్భంగా టాపర్ నట్లుగా నిలిచిన 8 జట్లు సూపర్-8 దశలో పోటీ చేస్తున్నాయి, వీటిలో మెరుగైన ప్రదర్శనతో నాలుగు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. ఇక్కడ సూపర్-8 వరకు చేరిన జట్ల పూర్తి వివరాలు

సూపర్-8లో చేరిన జట్లు:

➡ దక్షిణాఫ్రికా – గ్రూప్-1లో మూడు మ్యాచ్‌ల్లో మూడు గెలుపులతో అగ్రస్థానంలో నిలిచింది.

➡ భారత్ – గ్రూప్-1లో రెండుగెల్లతో సూపర్-8లో నిలిచింది.

➡ వెస్ట్ ఇండీస్ – గ్రూప్-1లో మూడు మ్యాచ్‌ల్లో ఒక విజయం సాధిస్తూ పోటీ కొనసాగించింది.

➡ జింబాబ్వే – గ్రూప్-1లో పోటీ చేసినప్పటికీ సూపర్-8లో పాయింట్లతో చేరింది.

➡ ఇంగ్లాండ్ – గ్రూప్-2లో సూపర్-8లో అగ్రస్థానంలో నిలిచింది.

➡ న్యూజిలాండ్ – గ్రూప్-2లో సూపర్-8కు అర్హత సాధించింది.

➡ పాకిస్థాన్ – గ్రూప్-2లో సూపర్-8లో పోటీ కొనసాగించింది.

➡ శ్రీలంకా – గ్రూప్-2లో కూడా సూపర్-8 దశలో ఉంది.

ఇలాంటి ఫార్మాట్‌లో సూపర్-8 దశలో మొత్తం ఎనిమిది జట్లు పోటీ పడుతుండగా, ఈ దశలో అత్యున్నత ప్రదర్శన కనబరిచిన నాలుగు జట్లు ఇప్పటికీ సెమీఫైనల్స్‌కు అర్హత సాధించి ఉన్నాయి:

✔ భారత్
✔ దక్షిణాఫ్రికా
✔ ఇంగ్లాండ్
✔ న్యూజిలాండ్

ఈ నాలుగు జట్లు సెమీఫైనల్ దశలో తాళం వేస్తున్నాయి, ఇక బెట్టర్ రన్నర్-అప్‌లు ఫైనల్ లక్ష్యానికి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు.



# అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం: మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తత, దాడులు కొనసాగుతున్నాయి

సందేశం టైమ్స్, ఇంటర్నేషనల్ డెస్క్, మార్చి 03: అమెరికా మరియు ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై ప్రారంభించిన యుద్ధ పరిస్థితి ఇంకా తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. ఫిబ్రవరి 28న సింహ శబ్దం ఆపరేషన్ (ఇజ్రాయెల్) మరియు మహా కోప ఆపరేషన్ (అమెరికా) పేర్లతో మొదలైన ఈ దాడుల్లో టెల్ అవీవ్, ఇస్ఫాహాన్, కేర్మాన్‌షాహ్ వంటి ప్రధాన ప్రాంతాల్లో భారీ పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ సహా అనేక ముఖ్యమైన నాయకులు లక్ష్యంగా మారారు. ప్రతీకార చర్యలో ఇరాన్ బ్యాలిస్టిక్ రాకెట్‌లు, డ్రోన్లు ఉపయోగించి ఇజ్రాయెల్‌పై దాడులు కొనసాగించగా, దక్షిణ లెబనాన్‌లో హిజ్బుల్లా సమూహం మిస్సైళ్లను ప్రయోగించింది. యుద్ధ పరిస్థితులు మధ్యప్రాచ్యంలో విమాన రవాణాను నిలిపివేయించడం, అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు పడిపోవడం, ఇంధన ధరలు పెరగడం వంటి ఆర్థిక, సామాజిక ప్రభావాలను చూపుతున్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ ప్రధానితో ఫోన్ ద్వారా సంప్రదించి శాంతి దిశగా చర్చలు జరిపారు. యుద్ధం కొనసాగుతున్నందున మధ్యప్రాచ్యంలో వ్యూహాత్మక ఉద్రిక్తత, ప్రజల భద్రతపై తీవ్ర ప్రభావం ఉండగా, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో అస్థిరత ఏర్పడింది. ప్రస్తుతం యుద్ధానికి ఎటువంటి ముగింపు ఉండకపోవడం ప్రజలు, దేశాలు, మార్కెట్లలో భయాందోళనను సృష్టిస్తోంది.

# భారత్ యుద్ధ పరిస్థితిపై ప్రధాని మోదీ తాజా స్పందన పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి



సందేశం టైమ్స్, ఇంటర్నేషనల్ డెస్క్, మార్చి 03: మిడ్‌ల ఈస్ట్‌లో అమెరికా–ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధ పరిస్థితులు తీవ్రంగా ముదురుతుండటంతో భారత్ అత్యవసర సూచనలతో స్పందించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఇజ్రాయెల్ ప్రధానిని ఫోన్‌లో సంప్రదించి యుద్ధ పరిణామాలపై భారత ఆందోళనను వ్యక్తం చేశారు, పౌరుల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని మరియు యుద్ధ చర్యలకు త్వరిత ముగింపు కావాలని కోరారు. భారత ప్రధాని అధ్యక్షతన కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ అత్యవసర సమీక్షను నిర్వహించి మిడ్‌ల ఈస్ట్ పరిస్థితిపై భారత స్తంభనలను, ప్రవాస భారతీయుల భద్రతపై చర్యలను చర్చించారు. మోదీ అలాగే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడితో కూడా మాట్లాడి ఈ ప్రాంతంలో జరిగిన దాడులపై తీవ్ర ఖండన చేయగా, అక్కడ ఉన్న భారతీయుల భద్రతకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని చెప్పారు. భారత్ యుద్ధ పరిస్థితులపై శాంతి, మాట్లాడటం మరియు రాజనీతిక పరిష్కారాలకే ప్రాధాన్యత ఇవ్వాలని పునరుద్ధరించింది మరియు అన్ని పౌరుల భద్రత కాపాడటం అత్యవసరమైన అంశమని మోదీ స్పష్టంగా తెలిపారు

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.